అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 06 జూలై 2026 పేజీలు : 04

# అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో తిరుగులేని శక్తిగా ఎదిగిన బిజేపి

- రాష్ట్ర మంత్రి సత్యకుమార్ వెల్లడి
- పామిడిలో ఘనంగా బిజేపి మన ఊరు మన జెండా కార్యక్రమం


బిజేపి జెండాను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర మంత్రి సత్యకుమార్


మంత్రి సత్యకుమార్‌కు జ్ఞాపికను అందజేస్తున్న దృశ్యం

**పామిడి, జులై 05 ప్రభాతవార్త**

జాతీయ వాదమే పునాదిగా నిర్మితమైన బిజేపి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో తిరుగులేని రాజకీయ శక్తిగా రూపుదిద్దుకుందని రాష్ట్ర మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. బిజేపి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం మన ఊరు మన జెండా కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర మంత్రి సత్యకుమార్ శ్రేణులతో కలిసి పట్టణంలో ఆపార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తి కన్నా పార్టీ ముఖ్యం పార్టీ కన్నా దేశం ముఖ్యం అన్న నినాదంతో మొదలైన సుదీర్ఘ ప్రయాణంలో బిజేపి కోట్లాది మందికి చేరువైందని తెలియజేస్తూ శ్యామా ప్రసాద్ ముఖర్జీ, అటల్ బిహారీ వాజపేయి నుండి నరేంద్రమోదీ, నితిన్ నబీన్ వరకూ దేశ రాజకీయాల్లో సంచల మార్పులకు నాంది పలికారని కొనియాడారు. జాతీయ వాదమే పునాదిగా దేశ సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడిన పార్టీ బిజేపి అని మన సంస్కృతిని ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేస్తూనే సమగ్ర అభివృద్ధి దేశ సేవ కోసం నిరంతర కృషి చేస్తోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళటానికి (కేంద్ర నిధులతో గ్రామాల్లో ఏర్పాటవుతున్న సిసి రోడ్లు, డ్రైనేజీలు, ఎల్ఈడీ లైట్లు, సచివాయాలు, రైతు సేవా కేంద్రాలు ఇతరత్ర అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ కేంద్రం నుండి రాష్ట్రానికి ఎలాంటి సహాయం అందుతుందో తెలియజేయటం) బిజేపి చేపట్టిన ప్రత్యేక ప్రజా సంపర్క కార్యక్రమమే మన ఊరు మన జెండా అంటూ ప్రతి గ్రామంలో పార్టీ జెండాను ఎగురవేయటమే లక్ష్యంగా ముందుకు సాగాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర మంత్రి సత్యకుమార్‌కు స్థానిక నాయకులు శ్రీ భోగేశ్వరస్వామి చిత్రపటాన్ని జ్ఞాపికగా అందజేశారు. ఈకార్యక్రమంలో బిజేపి అధ్యక్ష కార్యదర్శులు అంజినాయక్, కుమారస్వామి, నాయకులు రామ్ నరేష్, రాజశేఖర్, మనోజ్‌కుమార్, లక్ష్మీదేవి, పవన్‌కుమార్, సుందరయ్య, నరేంద్ర, వీరాంజనేయులు, వెంకట్రామిరెడ్డి, రామ్మోహన్, సుధీర్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ ప్రజల దశాబ్దాల కల ఉక్కు పరిశ్రమ

- సీమ ద్రోహి వైఎస్ జగన్ - మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

**కదిరి, జులై 5 ప్రభాతవార్త**

రాయలసీమ ప్రజల ఆంక్షలకు అనుగుణంగా యువతకు ఉపాధి కల్పించేలా కడప జిల్లా జమ్మల మడుగులో ఉక్కు పరిశ్రమకు శ్రీకారం చుట్టడం దశాబ్దాల కల అని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. కడపలో జెఎస్‌డబ్ల్యూ ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకోవడంలో రాయలసీమ పారిశ్రామిక ప్రగతిలో చారిత్రక మైలు రాయిగా నిలుస్తుందన్నారు. రాయలసీమను పారిశ్రామికంగా తీర్చి దిద్దాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయ ఉడు ముందుకు పోతున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో రెండు సార్లు శంకు స్థాపన చేసినప్పటికీ స్టీల్ ప్లాంట్ పనులు కనీసం అంగుళం కూడా ముందుకు సాగలేదని విమర్శించారు. ఆ ప్రాంతంలో మొలసిన కంప చెట్లు, పిచ్చి మొక్కలు తొలగించడానికి చర్యలు తీసుకోలేదన్నారు. గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం జీవో నెంబర్ 365 ద్వారా సుమారు 102 సాగునీటి ప్రాజెక్టులను రద్దు చేసి రాయలసీమ రైతులకు తీవ్ర అన్యాయం చేసిందని ఆరోపించారు. రాయలసీమ వెనుకబాటుకు వైసిపి ప్రభుత్వ విధానాలే ప్రధాన కారణమన్నారు. రాయలసీమ ప్రాంత ప్రజల దశాబ్దాల కల అయిన స్టీల్ ప్లాంట్‌ను 2028 నాటికి పూర్తి చేసి వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. బ్రాహ్మణీ స్టీల్స్ పేరుతో 10,760 ఎకరాల భూములు కేటాయించి ఓబులాపురం గనుల వ్యవహారంలో వేల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ఆ నిధులను సొంత మీడియా సంస్థల ఏర్పాటుకు మళ్లించడంతోపాటు వివిధ కంపెనీల నుంచి వచ్చిన పెట్టుబడులు జగన్ అండ్ కో సంస్థలకు మళ్లించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలో సజ్జల రామకృష్ణారెడ్డి కీలక పాత్ర పోషించారని ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో రూ.33వేల కోట్లతో రాయలసీమ హార్టికల్చర్ హబ్‌కు చర్యలు చేపడుతూ వ్యవసాయ రంగానికి కొత్త ఊపును ఇస్తున్నారన్నారు. నీటి వనరుల అభివృద్ధి, పారిశ్రామిక పెట్టుబడులు, ఉపాధి అవకాశాల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాష్ట్రంలో బందరు పోర్టు, భోగాపురం విమానాశ్రయం, బెలుగొండ ప్రాజెక్టు వంటి అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకొస్తే.. అయితే అవి రావడానికి కారణం తానే అంటూ జగన్ ప్రచారం చేస్తూ క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారని ఎమ్మెల్యే విమర్శించారు. గత ఐదేళ్ల వైసిపి హయాంలో రాయలసీమలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదని కూటమి ప్రభుత్వం వచ్చిన రెండేళ్ల కాలంలోనే అభివృద్ధి సంక్షేమం పరుగులు పెడుతుంటే జగన్ జీర్ణించుకోలేక విమర్శలు చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. రాయలసీమ అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిరంతరం కృషి చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.

# బుదిగుమ్మ వంతెన బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజ

- ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమే మా ప్రభుత్వ లక్ష్యం
- ప్రజలు సమస్యలు పరిష్కరించేందుకు ఒక కూలిగా పని చేస్తా : మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ


మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్





**బెలుగుప్ప జూలై 5 ప్రభాతవార్త**

ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ఒక కూలీగా పని చేస్తానని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు మండల పరిధిలోని రామ సాగరం బుదిగిమ్మ సమీపాన 100 కోట్లతో వంతెన బ్రిడ్జి నిర్మించడానికి ఆదివారం ఆర్థిక శాఖ మంత్రి పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ కొబ్బరికాయలు కొట్టి భూమ పూజ నిర్వహించారు అనంతరం దివంగత నేత నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు టిడిపి నాయకులు పయ్యావుల కేశవ్ కు పూలమాలలు వేసి స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆర్థిక శాఖ మంత్రి పయవుల కేశవ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లగా వంతెన బ్రిడ్జి లేకపోవడంతో గ్రామ ప్రజలు రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు ఇది దృష్టిలో ఉంచుకొని ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి కూటమి ప్రభుత్వం 100 కోట్లు మంజూరు చేయించి ఒక సంవత్సరం పైగా 700 మీటర్లు పొడవు 7 కిలోమీటర్లు తారు రోడ్డుతో వంతెన బ్రిడ్జి నిర్మించి ఎన్నో ఏళ్ల కల నెరవేరుతుందని తెలిపారు అలాగే అనంతరం జిల్లా రైతులు పండ్ల పెంపకం లో ఎంతో ముందున్నారని అన్నారు జిల్లాను ఆర్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దానికి కృషి చేస్తానన్నారు రైతులు రవాణా సౌకర్యం లేక ఎంతో ఇబ్బందులు పడే వారన్నా బూదిగుమ్మ బ్రిడ్జి రెడీ అయితే రాక రాకపోకులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు మన రాష్ట్రానికి పరిశ్రమల కోసం ఎంతో శ్రమ పడుతున్నామని అన్నారు ఆ పరిశ్రమలు వస్తే నిరుద్యోగుల ఎంతోమంది జీవితాలు బాగుపడతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి అధికారులు వి రాజగోపాల్ ఎస్ బాలకాటమయ్య జి నాగభూషణ టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి టిడిపి నాయకులు రాధాకృష్ణ జిల్లా నాయకులు బి మల్లికార్జున పెద్దతిప్పయ్య టిడిపి మండల కన్వీనర్ సునీల్ పవన్ కుమార్ చౌదరి ప్రసాదు కంచి రాముడు పురుషోత్తం చౌదరి ఎర్రి గౌడ్ శంకరప్ప రామ్మోహన్ చౌదరి ఆలయ కమిటీ చైర్మన్ ఎర్రి స్వామి నాయకులు కార్యకర్తలు మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సంత్ సేవాలాల్ ప్రబోధాలు స్ఫూర్తిదాయకం

- మంత్రి సత్యకుమార్‌యాదవ్


యాత్రను మంత్రి ప్రారంభిస్తున్న దృశ్యం


ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మంత్రి

**గుత్తి, జూలై 5 ప్రభాతవార్త**

బంజారాల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్ ప్రబోధనలు ప్రజలకు స్ఫూర్తిదాయకమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ పేర్కొన్నారు.

మండలంలోని సేవాలాల్ జన్మస్థలమైన సేవాఘడ్‌లో ఆదివారం సేవాలాల్ మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టిన భారత్ బంజారా ఏక్త సంకల్ప యాత్రను ఆయన ప్రారంభించారు. అంతకుమునుపు రాష్ట్ర మాజీ మంత్రి రఘువీరారెడ్డి, స్థానిక మాజీ ఎమ్మెల్యే మధుసూదన్‌గుప్తాలు ఆలయంలో ప్రత్యేక పూజలు గావించారు. అనంతరం మాత జగదాంబ ఆలయం, సేవాలాల్ మహారాజ్ ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ 18వ శతాబ్దంలో సేవాలాల్ మహారాజ్ బంజారాల్లో మార్పు తెచ్చేందుకు చేసిన కృషిని కొనియాడారు. ఒక సంఘసంస్కర్తగా, ఆధ్యాత్మికవేత్తగా ప్రజలకు విద్య క్రమశిక్షణ ఆర్థిక స్వావలంబన, మద్యపాన నిషేధాల పట్ల అవగాహన కల్పించడం గొప్ప విషయమని పేర్కొన్నారు. నైతికత సేవాతత్పరత సేవాలాల్‌కే దక్కుతుందన్నారు. సేవాఘడ్‌లో ప్రారంభమైన ఈ యాత్ర 14 రాష్ట్రాల మీదుగా ఏడు వేల కిలోమీటర్ల మేర 21 రోజులపాటు కొనసాగి ఢిల్లీ చేరనుంది. బంజారా భాషను అధికారికంగా 8వ షెడ్యూల్లో చేర్చాలని, బంజారా యూనివర్సిటీ సేవాఘడ్‌లో ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్లతో ఈ యాత్ర కొనసాగనుంది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు జగన్నాథరావు, మహారాజ్ ధర్మాధికారి, బాబుసింగ్, కిషన్ రాథోడ్, ఉమేష్ జాదవ్, రవీందర్, కేశవనాయక్, బాలానాయక్, శ్రీరాములునాయక్, తిప్పయ్యనాయక్, చక్రినాయక్, ఆంజనేయులు, నరేంద్రరాథోడ్, శివకుమార్‌నాయక్, మల్లికార్జుననాయక్, అశ్వర్థనాయక్, భారతిప్రసాద్, పురుషోత్తమాచార్యులు, బిజెపి నాయకులు, బంజారా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పిఏబిఆర్ డ్యామ్ లోని ఇన్ టేక్ వెల్‌ను

# ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి పయ్యావుల కేశవ్

- మోటార్లు ఆఫ్‌లో ఉండటం, ఒక్క అధికారి కానీ, ఒక్క వర్కర్ కానీ అందుబాటులో లేకపోవడంతో మంత్రి తీవ్ర ఆగ్రహం
- ఓఅండ్‌ఎం అధికారుల నిర్లక్ష్య ధోరణిపై మంత్రి మండిపాటు - జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని ఆదేశం
- తాగునీటి విషయంలో అలసత్వాన్ని సహించేది లేదు.. బాధ్యులపై తగు చర్యలు ఉంటాయి
- రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్




పిఏబిఆర్ డ్యాంమ్‌ను పరిశీలిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్, అధికారులతో ఫోన్‌లో మాట్లాడుతున్న మంత్రి

**అనంతపురం, జులై 05 ప్రభాతవార్త బ్యూరో**

పిఏబిఆర్ డ్యామ్‌లోని శ్రీరామిరెడ్డి ప్రాజెక్ట్ నుండి ఉరవకొండకు తాగునీటి సరఫరా చేసే ఇన్ టేక్ వెల్‌ను ఆదివారం సాయంత్రం రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ తనిఖీ సమయంలో మోటార్లు ఆఫ్‌లో ఉండటం, పైగా అక్కడ ఒక్క అధికారి కానీ, కనీసం ఒక్క వర్కర్ కానీ అందుబాటులో లేకపోవడంతో మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితులు, తీవ్రమైన నీటి ఎద్దడి ఉండి, డ్యామ్‌లో నీరు ఉన్నప్పటికీ ఉరవకొండకు నీటి సరఫరా చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై మంత్రి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఓఅండ్‌ఎం అధికారుల నిర్లక్ష్య ధోరణిపై మంత్రి మండిపడ్డారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తో ఫోన్ ద్వారా మాట్లాడి సంబంధిత అధికారులపై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా మంత్రి ఆదేశించారు. తాగునీటి విషయంలో ఇలాంటి అలసత్వాన్ని సహించేది లేదని, బాధ్యులపై తగు చర్యలు ఉంటాయని మంత్రి స్పష్టం చేశారు.

## బస్టాండ్ ఫీడర్ హై ఓల్టేజ్ ఎఫెక్ట్..

# టివీలు, ఐఫోన్లు, ఫ్యాన్లు దగ్ధం

- పరుగులు తీసిన ప్రజలు



**అనంతపురం,జూలై 5 ప్రభాతవార్త**

హై ఓల్టేజ్ సమస్య వల్ల లక్షలాది రూపాయలు నష్టం వాటిల్లింది. ఆదివారం స్థానిక గుత్తిరోడ్డు సబ్‌స్టేషన్ నుండి బస్టాండ్‌కు వెళ్లే ఫీడర్‌లో హై ఓల్టేజీ ఉత్పన్నం అవ్వడంతో ఆదివారం మధ్యాహ్నం షాపులు, లాడ్జిలలో టివీలు, ఫ్యాన్లు, ఛార్జింగ్‌పెట్టిన ఐఫోన్లు కాలిపోయాయి. టీవీలు కాలిపోయినపుడు పొగలు కమ్ముకోవడంతో లాడ్జీలో బసచేసిన వారు భయంతో బయటకు పరుగులు తీశారు. ఒక్కొక్క షాపులో ఒక్కొక్కరికి కనీసం రూ.10వేల నుండి లక్ష రూపాలయల వరకు టీవీలు, ఫ్యాన్లు, బల్బుల వల్ల నష్టం వాటిల్లింది. లాడ్జీలలో బసచేసిన వారి ఐఫోన్లు 50వేల నుండి లక్ష విలువ చేసేవి పాడైపోయాయి.

లాడ్జిలో బసచేసిన వారు లాడ్జి యాజమాన్యంతో వాగ్వాదానికి దిగారు. లాడ్జివారు సమస్య మాది కాదని విద్యుత్‌శాఖ వారిదని చెప్పి వారిని సముదాయించారు. ఈ బస్టాండ్ ఫీడర్ గత ఏడాది నుంచి ప్రజలకు ప్రతిరోజు అంతరాయం కలిగిస్తోంది. ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లిందో లేదో తెలియదు కానీ ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి వినియోగ దారులకు సమస్య లేకుండా పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# సంఘాల ముసుగు... కాసులకే పరుగు..!

- విద్యాశాఖ కమిషనర్ ఆదేశాలు బేఖాతర్ విద్యాసంస్థల్లోకి యదేచ్ఛగా ప్రవేశం
- పోలీసులకు ఫిర్యాదు చేసిన ఆగని వైనం



**అనంతపురం న్యూటౌన్, జూలై 5 ప్రభాతవార్త**

ప్రభుత్వ ,ప్రైవేటు విద్యాసంస్థల్లోకి విద్యార్థుల తల్లిదండ్రులు, ఎస్ఎంసి కమిటీ సభ్యులు మినహా ఇతర అనధికార వ్యక్తులు ప్రవేశించకూడదని గత విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఆ ఉత్తర్వులను పలు విద్యార్థి సంఘాలు ఉల్లంఘిస్తూ... విద్యా సంస్థల్లోకి యదేచ్ఛగా ప్రవేశిస్తున్నారు. అనధికారి వ్యక్తులు రాకూడదని ఆయా విద్యాసంస్థల యాజమాన్యం, సిబ్బంది చెబుతున్నప్పటికీ వారి మాటలను ఏ మాత్రం పట్టించుకోకుండా ప్రవేశించి గొడువ కు దిగుతున్నారు. ఈ విషయం పైన పోలీసులకు ఫిర్యాదు చేసినా కూడా అదేవిధంగా ప్రవేశిస్తున్నారని ఆయా ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరం జూన్ 12 నుండి ప్రారంభం అయింది. అయితే కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు నిబంధనలు పాటించడంలేదన్న కారణంతో పలు విద్యార్థి సంఘాలు ఉదయం ఆందోళనలు చేసి సాయంత్రం మామూళ్లు తీసుకుంటూ ఆ సమస్యలను గాలికొదిలేస్తున్నారు. అలాగే ప్రభుత్వ హాస్టల్స్ లో కూడా అక్కడున్న సమస్యలను తెలుసుకుని ఆందోళనలు చేస్తామని, ఉన్నతాధికారులకు వినతిపత్రాలు ఇస్తామని సంబంధిత వార్డెన్లు, విద్యాసంస్థల యాజమాన్యాలను భయాందోళనకు గురిచేస్తూ వారితో ఆఖరికిమామూళ్ళు తీసుకుంటూ సమస్యలను అక్కడికక్కడే వదిలేస్తున్నారు. దీంతో సంఘాలు విద్యార్థుల సమస్యలపై పోరాటు చేయడం లేదని కేవలం స్వార్థ ప్రయోజనాల కోసమే చేస్తున్నారని ప్రతి ఒక్కరూ బహిరంగంగానే విమర్శిస్తున్నారు. విద్యాసంస్థలు, ప్రభుత్వ హాస్టల్స్ ప్రారంభం రోజుల్లోనే ఆందోళలు చేసి పక్షం రోజుల్లోనే సమస్యలను గాలికి వదిలేసి తిరిగి మళ్లీ కొత్త సమస్యలను వెతికి వాటిపై ఆందోళనలు చేసి వాటికి కూడా అందినకాడికి పుచ్చుకుని ఆ సమస్యను కూడా గాలికి వదిలేస్తున్నారు. సంఘాలు ఇలా ఏర్పాటు కావాలి :విద్యార్థి సంఘం నిర్మాణం కావాలంటే ఒక అధ్యక్షులు, ముగ్గురు ఉపాధ్యక్షులు, ఒక ప్రధాన కార్యదర్శి, ముగ్గురు కార్యదర్శులు, ఒక కోశాధికారి, 24 మంది కార్యవర్గ సభ్యులు గల రాష్ట్ర కార్యవర్గం వుంటుంది. దీంతో పాటు ప్రతి జిల్లా కమిటీ సభ్యులు, రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సభ్యులు అయ్యి అయ్యి ఉంటారు. ఇదే విధంగా పట్టణ, ఏరియా, మండల కమిటీ సభ్యులు, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఉంటారు. పుట్టుకొస్తున్న కొత్త సంఘాలు:జిల్లాలో రోజుకో కొత్త సంఘం పుట్టుకొస్తోంది. పది మంది సభ్యులుంటే చాలు ఒక రాష్ట్ర విద్యార్థి సంఘంగా అవతరిస్తోంది. అందులో ఇద్దరు రాష్ట్ర కార్యవర్గంలో, మరో ఇద్దరు జిల్లా కార్యవర్గంలో ప్రధాన పాత్ర పోషిస్తారు. ఇటువంటి సంఘాలు కేవలం జిల్లా కేంద్రంలోనూ ఇతర పట్టణ, మండల కేంద్రాల్లోనూ కనిపిస్తాయి. మరే ఇతర నియోజకవర్గాల్లో వీరికి సభ్యులు ఉండరు. ఇదే పేరు మీద మరొక్కటి రెండు జిల్లాల్లో మరో పది మంది సభ్యులు ఉంటారు. 20 మంది సభ్యులుంటే చాలు ఒక రాష్ట్ర విద్యా సంఘంగా ఏర్పాడి చక్కగా ప్రైవేట్ విద్యాసంస్థలు, ప్రభుత్వ హాస్టల్స్ నుంచి డబ్బు వసూలు చేసుకోవచ్చే అనే ధోరణి కొనసాగుతోంది. అలాగే విద్యార్థి సంఘాలు ఐటిఐ, ఓపెన్స్ స్కూల్స్ నుండి కూడా భారీగా నిధులు వసూలు చేస్తుంటారని ఆరోపణలు వున్నాయి. పత్రికల్లో అవినీతి కథనాలు వస్తే పండగే: విద్యార్థుల సమస్యలపై పోరాటాలు చేయాల్సిన విద్యార్థి సంఘాలు విద్యార్థుల సమస్యలపై స్పందించిన దాఖలాలు అంతంతే అని చెప్పవచ్చు. రాజకీయ నాయకుల మాదిరి ప్రవర్తిస్తుంటారన్న ఆరోపణలు వున్నాయి. పత్రికల్లో ఫలానా అధికారికి అవినీతికి పాల్పడారన్న వార్త ప్రచరితం అయితే వారికి పండుగే. అదే రోజు సంబంధిత అధికారితో చర్చలు జరుపుతారని, అతడు స్పందించుకుంటే ఆయా కార్యాలయాల్లో ధర్నాలు, నిరసనలు చేస్తారు. అప్పటికి స్పందించకుంటే అవినీతి అధికారి, ఉద్యోగులను సస్పెండ్ చేయాలంటూ ఆపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తారనే విమర్శలు వున్నాయి. కనీసం ఇప్పటినుంచి అయినా సంఘాల పైన నమ్మకం, గౌరవం వచ్చేలా ముందుకెళ్తే బాగుంటుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

సర్ తడబాటు..! మరో పదిరోజుల్లో ఎన్యూమరేషన్ పూర్తి కావాలి
ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు పరుస్తాం
రైతుల భూ హక్కులను సంపూర్ణంగా పరిరక్షించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం.
సాహితీ సవ్యసాచి డాక్టర్ శాంతి నారాయణ
కలగానే బాలికల జూనియర్ కళాశాలకు సొంత భవనాలు..!
4 >>

## చాయ్ జిందగీ కేఫ్‌ను ప్రారంభించిన మంత్రి

- అభిమానులకు అండగా నిలిచిన మంత్రి సవిత



చాయ్ జిందగీ కేఫ్ ను ప్రారంభిస్తున్న మంత్రి సవిత

పెనుకొండ జులై 05 ప్రభాతవార్త

పెనుకొండ పట్టణంలోని టిడిపి కార్యాలయం పక్కన ఏర్పాటు చేసిన చాయ్ జిందగీ కేఫ్ ను రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖల మంత్రి సవిత ఆదివారం ప్రారంభించారు. మంత్రి అభిమానులు శివ, లక్ష్మీకాంత్ స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో మంత్రి సవిత తన సొంత నిధులతో ఈ కేఫ్‌ను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, యువత ఉద్యోగాల కోసం మాత్రమే ఎదురుచూడకుండా స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని సూచించారు. తనను అభిమానించే వారి అభివృద్ధికి కూడా ఎల్లప్పుడూ అండగా ఉంటానని మంత్రి సవిత పేర్కొన్నారు. ఈ కేఫ్ విజయవంతంగా నడిచి శివ, లక్ష్మీకాంత్ కుటుంబాలకు మంచి ఆదాయం తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య, పట్టణ కన్వీనర్ శ్రీరాములు, టిడిపి నాయకులు త్రివేంద్ర, బాబుల్ రెడ్డి, అమ్మవారిపల్లి వాసు, మరువపల్లి శ్రీనాథ్, సాయి ప్రసాద్, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన తహశీల్దారు

గుడిబండ, జూలై 5 ప్రభాతవార్త



ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొన్న తహశీల్దారు

మండల పరిధిలోని చిగతుర్పి గ్రామంలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియను తహశీల్దారు కళ్యాణ్ చక్రవర్తి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నేలకోటప్ప ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా బిఎల్ఓ లు చేపడుతున్న ఓటరు జాబితా ధృవీకరణ, అవసరమైన పత్రాల సేకరణ, ఫారాల స్వీకరణ తదితర అంశాలను వారు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అర్హులైన ప్రతి ఓటరు వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా పారదర్శకంగా విధులు నిర్వహించాలని సూచించారు. అలాగే ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఓటర్లు కూడా అవసరమైన ధృవీకరణ పత్రాలు , ఫోటోలను సకాలంలో అందజేసి ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ రాధామణి, విఆర్ఎ భాగ్యమ్మ పాల్గొన్నారు.

## రాయలసీమ ప్రాజెక్టుల సాధన కోఆర్డినేటర్‌కు సన్మానం



సన్మానం చేస్తున్న దృశ్యం

అమరాపురం జూలై 5 ప్రభాతవార్త

శ్రీ సత్యసాయి జిల్లా ఎత్తిపోతుల పథకం, గ్రేటర్ రాయలసీమ ప్రాజెక్టుల సాధన టాస్క్ ఫోర్స్ కమిటీ కోఆర్డినేటర్ గా నియమితులైన అమరాపురం మండలం హాలుకూరు కాంతరాజుకి, బసవనపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ఆదివారం ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు శివన్న, మండల వైకాపా కన్వీనర్ త్రిలోక్నాథ్, వైకాపా పంచాయతీ కన్వీనర్ ఆటో శివ, మాజీ సర్పంచ్ నరసింహప్ప, వైకాపా సీనియర్ నాయకులు దివాకర్ , దాసరిశ్రీరాములు, మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు తిప్పా నాయక్,గిరీష్ నాయక్, మాజీ డీలర్ కృష్ణా నాయక్, జగదీష్ నాయక్, హనుమంతనపల్లి నారాయణప్ప, మాజీ సర్పంచ్ ఈరన్న, ఆటో తిప్పయ్య, మండల బూత్ మేనేజర్ రామ్మూర్తి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు సురేష్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంతరాజుకు శాలువా పూలమాలలతో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ అధిష్టానం చురుకుగా పాల్గొనే నాయకులకు ఉన్నత పదవులు కేటాయించినట్లు భవిష్యత్తులో మరింత ఉన్నత పదవికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం హనుమంతనపల్లి గ్రామంలో మాజీ వైస్ సర్పంచ్ నారాయణప్ప భార్య అనారోగ్యంతో ఆసుపత్రిలో వైద్య చికిత్సలు పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా స్థానిక నాయకులతో కలిసి కాంతరాజు ఆమెను పరామర్శించారు.

## నేత్రదానంతో మరో ఇద్దరికి కంటిచూపు ప్రదానం



నేత్రదానం చేస్తున్న కుటుంబ సభ్యులు

రామగిరి, జూలై 5 రామగిరి

మండలంలోని పేరూరు గ్రామంలో వై.సత్యనారాయణ(75) మృతిచెందడంతో ఆయన నేత్రాలను దానం చేశారు. ఆదివారం తెల్లవారుజామున మృతిచెందడంతో బెంగళూరుకు చెందిన డాక్టర్ రాజ్‌కుమార్ నేత్రదాన కేంద్రం నిర్వాహకులు వచ్చి ఆయన కళ్లను సేకరించారు. ఆయనభార్య నాగరత్నమ్మ, వారి కుటుంబసభ్యులందరూ కలిసి ఆయన నేత్రాలను దానం చేసి మరొకరికి చూపు వచ్చేలా చేశారు. మారుమూల గ్రామీణ ప్రాంతం కూడా నేత్ర దానం చేయడం పట్ల పలువురు వారి కుటుంబాన్ని అభినందించారు. ప్రతి ఒక్కరు నేత్రదానం చేయడానికి ముందుకు వస్తే ఎంతో బాగుంటుందన్నారు.

నేడు బెస్ట్ యూనివర్సిటీలో...

## "ది అనంతపురం నైట్ ఫిలిం" సక్సెస్ మీట్

-నిర్మాత, పారిశ్రామికవేత్త జిఎం సురేష్ ప్రకటన

గోరంట్ల, జూలై 5 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లా నేపథ్యంలో "ది అనంతపురం నైట్ ఫిలిం" పేరుతో చిత్రీకరించిన సినిమా సక్సెస్ మీట్‌ను గోరంట్ల మండలంలోని బెస్ట్ యూనివర్సిటీలో సోమవారం నిర్వహిస్తున్నట్లు పారిశ్రామికవేత్త, సినీ నిర్మాత జిఎం సురేష్ పేర్కొన్నారు. సోమవారం మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు యూనివర్సిటీ క్యాంపస్‌లో సినిమా యూనిట్ సభ్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. కళాకారులను ప్రోత్సహించే వ్యక్తులందరూ ఈ కార్యక్రమానికి హాజరై అభినందించాలని ఆయన కోరారు.

## "అక్షర జ్యోతి" సేవలు అభినందనీయం

- ఆదర్శ ఉపాధ్యాయ దంపతులకు సన్మానం

గోరంట్ల, జూలై 5 ప్రభాతవార్త



శిక్షణ కేంద్రం నిర్వాహకులను సన్మానిస్తున్న దృశ్యం

గోరంట్లలోని శ్రీసత్యసాయి అక్షర జ్యోతి శిక్షణా కేంద్రం గత ఐదేళ్లుగా సంచార జాతుల పిల్లల విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తోంది. ఇందులో భాగంగా ఈ ఏడాది 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన చేనేత కుల విద్యార్థులను సంస్థ ప్రత్యేకంగా గుర్తించి ఘనంగా సన్మానించి అభినందించింది. విద్యాసేవలతో పాటు సామాజిక బాధ్యతగా చౌడేశ్వరీకాలనీలో 300 మందికి ఉచిత కంటి ఆపరేషన్లు చేయించి, వారికి కంటి అద్దాలను కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని పేద విద్యార్థుల చదువు కోసం అంకితభావంతో సేవలందిస్తూ, ఇటీవల "రాష్ట్ర ఉత్తమ అవార్డు"ను అందుకున్న ప్రశాంతి గ్రామ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు దేవాంగ జగదీశ్వర, సాయిలీలను సంస్థ ఘనంగా సత్కరించింది. ప్రశాంతి నిలయంలో విశ్రాంత జీవితాన్ని గడుపుతున్న రిటైర్డ్ హెల్త్ ఆఫీసర్ దేవాంగ పిట్టా శ్రీనివాసులు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి సమాజ శ్రేయస్సు కోసం పాటుపడుతున్న ఈ ఆదర్శ ఉపాధ్యాయ దంపతులను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేస్తున్న వారి సేవలు సమాజానికి ఎంతో స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

సర్వే ఫలితాల్లో వెనుకబడ్డ...

## 5 గ్రామాల్లో తహశీల్దార్ తనిఖీలు

గోరంట్ల, జూలై 5 ప్రభాతవార్త



సర్వేను పరిశీలిస్తున్న తహశీల్దార్

మండల వ్యాప్తంగా ఐదు గ్రామాల పరిధిలోని పలు పోలింగ్ బూతుల్లో టార్గెట్ రీచ్ కాని సర్వే ప్రక్రియను మండల తహశీల్దార్ మధునాయక్ ఆదివారం పరవేక్షించారు. ఈ సందర్భంగా మండలంలోని గోరంట్ల 221, బాచన్నపల్లి 258, వానవోలు 257, 258, చుండూరువాండ్లపల్లి 227, గంగంపల్లి 251, 252 పోలింగ్ కేంద్రాల్లో బిఎల్ఓల ఆధ్వర్యంలో జరుగుతున్న సర్వే ప్రక్రియను తహశీల్దార్ పరిశీలించారు.

## నోరు అదుపులో పెట్టుకోవాలి ప్రకాశ్ రెడ్డి..

సింగల్ విండో అధ్యక్షుడు గణేష్




అమరాపురం జూలై5 ప్రభాతవార్త

మడకశిర నియోజకవర్గ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుపై తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని అమరాపురం సింగల్ విండో అధ్యక్షుడు గణేష్ మండి పడ్డారు .ఎమ్మెస్ రాజుఎలాంటివారో నియోజకవర్గ కూటమి కుటుంబ సభ్యులకు, కార్యకర్తలకు, ప్రజలకు మరియు రైతులకు బాగా తెలుసని, అవినీతి పాలనపై సింహంలా పోరాటం చేసిన వ్యక్తి అని పేర్కొన్నారు. గత ప్రభుత్వ అవినీతి పాలనలో నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోక అంతమైపోతున్న తరుణంలో ఎమ్మెస్ రాజు రాకతో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఇద్దరు మడకశిర అవినీతిపరులను తరిమేసి, నియోజకవర్గాన్ని అభివృద్ధి బాట పట్టించారు.ఎమ్మెస్ రాజు ప్రతిక్షణం ప్రజల క్షేమం కోసం, నియోజకవర్గ అభివృద్ధి,నిర్మాణం కోసం శ్రమిస్తున్నారు. ఎక్కడా అవినీతికి తావులేకుండా పారదర్శకంగా పనిచేస్తున్నారు.ఒక్కసారి కళ్ళు తెరిచి మీ అవినీతిపైన, నీ దుర్మార్గాలపైన కన్నేసి నీ బయోడేటా అంతా తీస్తే నువ్వు ఎక్కడికైనా పారిపోవాల్సి వస్తుంది ప్రకాష్ రెడ్డి అని ప్రశ్నించారు. మా నాయకుడు ఎమ్మెస్ రాజు పై చేసిన ఆరోపణలను నువ్వు నిరూపించకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని, ఇంకొకసారి నోటికొచ్చినట్టు మాట్లాడితే ఊరుకునేది లేదు అంటూ తోపుదుర్తి ప్రకాష్ రెడ్డికి గణేష్ తీవ్ర స్థాయిలో హెచ్చరించారు

## ఎమ్మెల్యే రాజు ఇచ్చిన సవాల్‌ను స్వీకరించు

ప్రకాష్‌రెడ్డికి ఎస్సీసెల్ నాయకులు హితవు



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు

రామగిరి, జూలై 5 ప్రభాతవార్త

దళిత ఎమ్మెల్యే టీడీపీలో పైస్థాయికి ఎదిగితే ఆయనను టార్గెట్ చేసి అక్రమాస్తుల గురించి మాట్లాడుతావా అంటూ రాప్తాడు మాజీ ఎమ్మెల్యేప్రకాశ్ రెడ్డిపై టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నీకు దమ్ము, ధైర్యం ఉంటే మా ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ఇచ్చిన సవాల్‌ను స్వీకరించి 1 ఆక్రమాస్తులు నిరూపించాలని లేకుంటే నీకు తగిన విధంగా బుద్ధిచెబుతామంటూ ఎస్సీ సెల్ నాయకులు హెచ్చరించారు. ఆదివారం మండల కేంద్రంలోని రామగిరి టీడీపీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో టీడీపీ ఎస్సీసెల్ జిల్లా అధికార ప్రతినిధి సుబ్బరాయుడు, మండల ప్రధానకార్యదర్శి ఆవుల ముత్యాలు, నా ప్రాడు మార్కెట్యార్డ్ డైరెక్టర్ పోతన్న, ఎంపీటీసీ శ్రీనివాసులు, క్రాంతి, మారెన్న, సుబ్బురాయుడు. శేఖర్లు మాట్లాడారు. ప్రకాష్‌రెడ్డి నీకు పిచ్చిపట్టి దిక్కుతోచక ఏవేవో మాట్లాడుతున్నావ్, చెప్పులు షాపులో పనిచేసి చెప్పులు కుట్టిన వారు ఎమ్మెల్యేలు కాకూడదా ఒక వ్యక్తికి ఎమ్మెల్యే పదవివస్తే ఓర్వలేవా, దళితుల తడాకా చూపిస్తాం అంటూ ధ్వజమెత్తారు. గురువారం సాయంత్రం వరకు గడువు నీవు చేసిన ఆరోపణలు నిరూపించాలి లేకుంటే మీ ఇంటిని ముట్టడిస్తామన్నారు.

## చిరుత దాడిలో ఆవు దూడ మృతి



మృతి చెందిన ఆవు దూడ

కంబదూరు, జూలై 5, ప్రభాత వార్త

కంబదూరు మండల కేంద్రానికి సమీపంలోని సిద్ధుల గవ్వ కొండ వద్ద ఆదివారం సాయంత్రం చిరుత దాడిలో ఓ ఆవు దూడ మృతి చెందింది.బాధిత రైతు, బ్రహ్మయ్య ఆలయ నిర్వాహకుడు హనుమంతప్ప తెలిపిన వివరాల ప్రకారం.. మేపు కోసం ఆవు దూడను సిద్ధుల గవ్వ కొండకు తీసుకెళ్లగా చిరుత దాడి చేసి హత మార్చినట్లు తెలిపారు. ఈ ఘటనలో తనకు సుమారు రూ.30 వేల మేర ఆర్థిక నష్టం వాటిల్లిందని హనుమంతప్ప ఆవేదన వ్యక్తం చేశారు. అటవీ శాఖ అధికారులు ఘటనపై విచారణ చేపట్టి, తనకు తగిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.స్థానికులు కూడా చిరుత సంచారం నేపథ్యంలో గ్రామాల సమీప ప్రాంతాల్లో పశువులను మేపే సమయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## రబీ సీజన్‌లో 2,472.750 మెట్రిక్ టన్నుల రాగుల సేకరణ

న- జిల్లా జాయింట్ కలెక్టర్ మోర్య భరద్వాజ్



జెసి మోర్య భరద్వాజ్

పుట్టపర్తి, జూలై,5, ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాగుల సేకరణ కార్యక్రమం జిల్లాలోని 32 మండలాల్లో విజయవంతంగా పూర్తయిందనీ జిల్లా జాయింట్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 2,015 మంది రైతుల నుండి 2,472.750 మెట్రిక్ టన్నుల రాగులు సేకరించబడ్డాయన్నారు. రాగుల సేకరణ ద్వారా రైతులకు సుమారుగా రూ. 12.08 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు. మొదట జిల్లాకు 1,500 మెట్రిక్ టన్నుల సేకరణ లక్ష్యాన్ని కేటాయించగా, రైతుల డిమాండ్ మేరకు ప్రభుత్వం అదనంగా మరో 1,010 మెట్రిక్ టన్నుల లక్ష్యాన్ని పొడిగించిందన్నారు. ప్రస్తుత రబీ మార్కెటింగ్ సీజన్ రాగుల కొనుగోలు ప్రక్రియ, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం జూన్ నెలాఖరుతో ముగిసింది. ఈ నేపథ్యంలో జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాలను అధికారికంగా మూసివేసినట్లు అధికారులు తెలియజేశారు.

## పంట పొలంలోనే...కాడెద్దులు మృతి

-రూ,1.70 లక్షల విలువచేసే వ్యవసాయ పశువులు పాము కాటుకు మృతి

- పోస్టుమార్టం చేసిన పశువైద్యాధికారి



మృతి చెందిన జత ఎద్దులు

గోరంట్ల, జూలై 5 ప్రభాతవార్త

గోరంట్ల మండలంలోని వానవోలు పంచాయతీ పరిధిలోని మాచన్నపల్లి గ్రామానికి చెందిన రైతు కమ్మ పెద్దకిష్టయ్యకు చెందిన జత ఎద్దులు పాముకాటుకు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు బాధితులు తెలిపారు. వివరాలు ఇలా వున్నాయి. రోజువారి పశువుల మేత కోసం గ్రామ సమీపంలోని పప్పురోళ్ల బావి వద్ద రైతు పొలంలో పశువులు పశుగ్రాసం మేస్తుండగా ఈ సంఘటన జరిగిందని తెలిపారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన జత ఎద్దుల విలువ దాదాపు 1.70 లక్షల విలువ వుంటుందని రైతు వాపోయాడు. వానవోలు పశువైద్యాధికారి సంఘటనా స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిర్వహించినట్లు తెలిపారు. జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధిత రైతు కోరుతున్నాడు.

## మత సామరస్యానికి నిదర్శనంగా మొహరం వేడుకలు

పెద్దిరెడ్డిపల్లిలో భక్తిశ్రద్ధలతో ముగిసిన 10 రోజుల పండుగ



పీర్ల ఊరేగింపు జలాధికి తరలిన పీర్లు

పరిగి, జూలై 5 (ప్రభాత వార్త)

సత్యసాయి జిల్లా పరిగి మండలం పెద్దిరెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం నాడు మొహరం పండుగ ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ముగిశాయి. వారం రోజులుగా కొనసాగిన వేడుకలలో భాగంగా చివరి రోజున పీర్లను ఊరేగింపుగా తీసుకెళ్లి జలాధిలో నిమజ్జనం చేశారు.భక్తి శోభతో పీర్ల ఊరేగింపు ఉదయం నుండే గ్రామం అంతా పండుగ వాతావరణం నెలకొంది. పీర్ల వద్ద ప్రత్యేక పూజలు, ఫాతియా పఠనం నిర్వహించారు. అనంతరం డప్పులు, బ్యాండ్ మేళాలతో పీర్లను ఊరేగింపుగా గ్రామ ప్రధాన వీధుల గుండా తీసుకెళ్లారు. హిందూ, ముస్లిం సోదరులు కలిసి పీర్లకు నీరాజనాలు పట్టారు.

ఊరేగింపు అనంతరం గ్రామ శివారులోని జలాధికి చేరుకొని పీర్లను నిమజ్జనం చేశారు.మత సామరస్యానికి నిదర్శనం 10 రోజుల పాటు జరిగిన ఈ మొహరం వేడుకలు మత సామరస్యానికి ప్రతీకగా నిలిచాయి. హిందువులు కూడా ఉపవాసాలు ఉండి, పీర్లకు మొక్కులు చెల్లించారు. గ్రామ పెద్దలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. శాంతి, సహనం, సందేశాన్ని ఈ పండుగ ఇస్తుంది" అని గ్రామ పెద్దలు తెలిపారు.పెద్ద ఎత్తున ప్రజల హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో ..తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, జూలా రెడ్డి, నర్సా రెడ్డి, కొండారెడ్డి, కృష్ణారెడ్డి, అక్కులప్ప, ఆదెప్ప, సిద్ధప్ప, మల్లికార్జునతో పాటు గ్రామ ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ మత సామరస్యాన్ని కాపాడుకోవాలని, అందరూ కలిసి మెలిసి ఉండాలని పిలుపునిచ్చారు.

## అర్హులైన వారి ఒక్క ఓటు తొలగించిన ఉద్యమిస్తాం



ఎస్ ఐ ఆర్ లో పాల్గొన్న వైసీపీ నాయకులు

రాయదుర్గం జులై 05 ప్రభాతవార్త

ఓటరు జాబితా సమగ్ర సర్వేలో అర్హులైన వారి ఓట్లు ఒక్క ఓటు తొలగించిన ఉద్యమిస్తామని వైఎస్ఆర్సిపి నాయకులు రాష్ట్ర చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి ఎస్ఐఆర్ కోఆర్డినేటర్ పోరాళ్ల శివకుమార్ పేర్కొన్నారు ఆదివారం రాయదుర్గం పట్టణంలోని వాల్మీకి నగర్ నందు 32 అవార్డు 213బూత్ లో బీ ఎల్ ఓ వెంకటేష్తో,వైసీపీ నాయకులతో కలిసి ఓటర్ జాబితా సమగ్ర సర్వే కార్యక్రమంలో పాల్గొన్నారు

ఈ సందర్భంగా వారు స్థానిక వైసిపి నాయకులు క్షేత్రస్థాయిలో ఎస్ ఐ ఆర్ ప్రోగ్రాంలో పాల్గొని ఓటర్ జాబితాలోని అర్హులైన ప్రతి ఓటరు కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారికి తెలియజేశారు ఎక్కడ అవకతవకలు జరగకుండా జాగ్రత్తగా చూసుకోవాలని వారిని ఆదేశించారు ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షుడు మేకల శ్రీనివాసులు ఉపాధ్యక్షులు గోళ్ళమితి స్మైల్ నాయకులు రఘురాము దివాకర సిద్ధప్ప అరవింద్ బాబు ఎస్ ఐ ఆర్ అడ్వైజర్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు

మంత్రి సవిత సమక్షంలో

## టిడిపి నాయకుల జన్మదిన వేడుకలు

పెనుకొండ జులై 05,ప్రభాతవార్త



కేక్ కట్ చేయిస్తున్న మంత్రి సవిత

బిసి సంక్షేమ శాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితా సమక్షంలో పట్టణ టిడిపి కన్వీనర్ శ్రీరాములు, టిడిపి నాయకులు సాయి ప్రసాద్‌ల జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత వారితో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం శ్రమించేవారికి ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గీత హనుమంతు, ఎస్ఎస్ గిరి, టిడిపి నాయకులు త్రివేంద్ర, బాబుల్ రెడ్డి, సోమందేపల్లి మండల కన్వీనర్ వెంకటేష్ , మాజీ మండల కన్వీనర్ సిద్దలింగప్ప, తదితరులు పాల్గొన్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో జరిగిన జన్మదిన వేడుకల్లో కురుబ సంగం నాయకులు బండ్లపల్లి శివయ్య ,ఎగువగడ్డ కురుబ నంజుండ, సోము, నంజుండ,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ భగవానుడి జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శం

మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి



పల్లె రఘునాథ్ రెడ్డికి ఘనస్వాగతం పలుకుతున్న కృష్ణాపురం గ్రామస్తులు

బుక్కపట్నం, జూలై 05, ప్రభాతవార్త



విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న పల్లె రఘునాథ్ రెడ్డి

ధర్మ పరిరక్షణ, న్యాయం, కర్తవ్యనిర్వహణలో శ్రీకృష్ణ భగవానుడి జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. బుక్కపట్నం మండలం కృష్ణాపురం గ్రామ ప్రజల సహకారంతో రూ.43 లక్షల వ్యయంతో నిర్మించిన శ్రీకృష్ణుని ఆలయం తోపాటు శ్రీకృష్ణుని విగ్రహ ప్రతిష్ఠ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి గ్రామస్థులు, ఆలయ కమిటీ సభ్యులు డప్పు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికి పూలమాలలతో సత్కరించారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, వేదపండితుల ఆశీర్వచనాల్లో మాజీ మంత్రి పాల్గొని శ్రీకృష్ణ పరమాత్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతలు, గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులను అభినందించారు. ఆలయ నిర్మాణ రంగంలో తాను భాగస్వామ్యం కావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఆలయ విగ్రహానికి రూ.50 వేలు అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, జీవితంలో ఎన్ని కష్టాలు, సవాళ్లు ఎదురైనా ధైర్యం, వివేకం, సంకల్పంతో ముందుకు సాగి విజయాలను సాధించిన శ్రీకృష్ణుని జీవితం సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. గ్రామంలో ఇలాంటి ఆధ్యాత్మిక కేంద్రాలు ఏర్పడటం సామాజిక ఐక్యతకు, సనాతన ధర్మ పరిరక్షణకు దోహదపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు సహకార సొసైటీ అధ్యక్షులు అప్పసామి నాయుడు , టీడీపీ కన్వీనర్ మల్లి రెడ్డి, గంగాధర్, మాజీ సర్పంచ్ నారాయణ స్వామి ,ఆంజనేయులు ,కిష్టప్ప ,వెంకటరాముడు ,గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించండి...!

మంత్రిసత్యకుమార్‌కు విన్నవించిన ఏపీ జేఏసీ నాయకులు

ధర్మవరం, జూలై 5, ప్రభాతవార్త



మంత్రి సత్యకుమార్యాదవ్ కు వినతిపత్రాన్ని అందిస్తున్న ఏపీ జేఏసీ జిల్లానాయకులు.

తమ దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూడాలని ఏపీ జేఏసీ సత్యసాయిజిల్లా అధ్యక్షులు రామ్మోహన్, జనరల్ సెక్రటరీ ఆర్చంద్రమ్మ్లు రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్యాదవ్కు విన్నవించారు. ఈ మేరకు మంత్రిని వారు ధర్మవరంలో కలిసి సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లకు సంబంధించిన బకాయిల చెల్లింపు, వైద్యఆరోగ్యశాఖలో తొలగించబడిన ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవడం వంటి సమస్యను విన్నవించారు. అదేవిధంగా ప్రభుత్వ రంగసంస్థలకు, గురుకుల సొసైటీలకు పదవీవిరమణ వయస్సు 60 నుంచి 62కు పెంచాలని, మెమో 57 ప్రకారం 11వేల మందికి పీసీఎస్ నుంచి ఓపీఎస్ అమలు వంటి అంశాలలో సానుకూల నిర్ణయాలు తీసుకున్నప్పటలికీ పీఆర్సీ, డీఏలు మంజురు, సరెండర్ లీవ్ బకాయిలు, సీపీఎస్ ఉద్యోగుల సమస్యలు, తదితర విషయాలలో కాలయాపం చేయడం అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నామని జేఏసీ నాయకులు పేర్కొన్నారు. మంత్రిని కలిసిన వారిలో జేఏసీ నాయకులు నాగార్జునశెట్టి, ఈశ్వరప్ప, పెనుబోలు శంకర్నానే రవీంద్రారెడ్డి, షబ్బీర్, చలపతి, శ్రీనివాసులుతదితరు లు ఉన్నారు.

## ఎమ్మెల్యే ఎంఎస్ రాజుపై చేసిన ఆరోపణలను నిరూపించాలి

రాష్ట్ర కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ

మడకశిర, జూలై 5 ప్రభాతవార్త

రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజుపై చేసిన ఆరోపణలను ఆధారాలతో నిరూపించాలని రాష్ట్ర కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. ఆదివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఇటీవల ప్రకాశ్ రెడ్డి పరిటాల కుటుంబం, అనంతరం ఎంఎస్ రాజుపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.ఎంఎస్ రాజు గత 20 సంవత్సరాలుగా సామాజిక కార్యకర్తగా, ప్రజా నాయకుడిగా అట్టడుగు వర్గాల హక్కుల కోసం పనిచేస్తున్నారని, ఆయనపై ఆరోపణలు చేయడం బాధ్యతారాహిత్యమని పేర్కొన్నారు. ప్రజా సేవకు కట్టుబడి పనిచేస్తున్న నాయకుడిపై నిరాధార ఆరోపణలు చేయడం సరికాదన్నారు.2019లో ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత ప్రజా సేవ కంటే వ్యక్తిగత ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇచ్చారనే విమర్శలు ప్రకాశ్ రెడ్డిపై ఉన్నాయని లక్ష్మీనారాయణ ఆరోపించారు. ప్రజల్లో, పార్టీ నాయకత్వంలో ప్రాధాన్యం పొందేందుకు ఎంఎస్ రాజు,పరిటాల కుటుంబంపై విమర్శలు చేస్తున్నారని అన్నారు.ఎంఎస్ రాజుపై చేసిన ఆరోపణలను ఆయన నిర్దేశించిన గడువులోగా ఆధారాలతో రుజువు చేయాలని, లేనిపక్షంలో రాజకీయ సన్యాసం తీసుకోవాలని లక్ష్మీనారాయణ సూచించారు.

# హక్కుల సాధన కోసం ఉద్యమం

## - రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.లింగమయ్య

పామిడి, జులై 05 ప్రభాతవార్త

రజకులంతా హక్కుల సాధన కోసం ఉద్యమించాలని రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.లింగమయ్య పిలుపునిచ్చారు. ఈనెల 12న గుత్తిలో జరుగనున్న రజక ఆకాంక్ష సభను జయప్రదం చేయటంలో భాగంగా ఆదివారం స్థానిక రజక కమ్యూనిటీ హాల్ నందు జరిగిన రజక వృత్తిదారుల సమాఖ్య సమావేశానికి ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.లింగమయ్య హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రజకులను ఎస్సీ జాబితాలో చేర్చేందుకు తీసుకొచ్చిన జి.ఓ నెంబర్ 343ను వెంటనే అమలు చేస్తూ వారి అభ్యున్నతికి పాటుపడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు సి.నాగప్ప మాట్లాడుతూ జి.ఓ నెంబర్ 27 ప్రకారం ప్రభుత్వ కార్యాలయాల్లో వాషర్‌మెన్ పోస్టులు, వస్త్రాల క్వీనింగ్ కాంట్రాక్టుల్లో రజకులకే ప్రాధాన్యత కల్పించాలని, ప్రముఖ దేవాలయాల ట్రస్ట్ బోర్డుల్లో సభ్యత్వం, స్థలాల పరిరక్షణకు శాశ్వత హక్కులు, లాండ్రీ షాపుల తరహాలో వన్ కేటగిరి కింద ప్రతి రజక కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా అందించాల్సిన అవసరం ఎంతైనావుందని తెలిపారు. పామిడి నాయకులు సి.శ్రీరాములు మాట్లాడుతూ శిథి లావస్థకు



రజక వృత్తిదారుల సమాఖ్య సమావేశంలో సి.లింగమయ్య

చేరిన దోభిఘాట్‌ల మరమ్మత్తులకు నిధులను కేటా యించి 50 ఏళ్ళు దాటిని ప్రతి రజకునికి రూ.5 వేల పెన్షన్‌ను మంజూరు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో రజక వృత్తిదారుల సమాఖ్య పామిడి అధ్యక్ష కార్యదర్శులు సుంకన్న, రాజేష్, గార్లదిన్నె అధ్యక్షులు రాముడు, శ్రీనివాసులు, కల్లూరు అధ్యక్షులు పుల్లన్న, గుత్తి అధ్యక్షులు నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

# దూదేకుల సేవా సంఘం ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంపు

తాడిపత్రిఅర్బన్, జూలై 5 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలో దూదేకుల సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. అనంతపురానికి చెందిన కిమ్స్ సవేరా ఆసుపత్రి సౌజన్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. తాడిపత్రిలోని పుట్లూరు రోడ్డులో వున్న దూదేకుల సేవా సంఘం కార్యాలయం వద్ద నిర్వహించిన వైద్యశిబిరంలో హాజరైన వారికి కిమ్స్ సవేరా ఆసుపత్రి వైద్యులు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపులో గుండె జబ్బులు, కంటి జబ్బులకు సంబంధించి పరీక్షలు నిర్వహించారు. కిమ్స్ సవేరా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నాగేష్, ఈసీజీ నిపుణులు హనుమంతు, కంటి వైద్యనిపుణులు ఇర్ఫాన్, సిబ్బంది సాంబ, ఏయా, ప్రతిమ, మోహన్‌రెడ్డిలు వైద్య శిబిరానికి హాజరై దాదాపు 100 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ కింద అనంతపురంలోని కిమ్స్ సవేరా ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తామన్నారు. ప్రతి ఏడాది దూదేకుల సేవా సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తోంది. హాజరైన వారికి అల్పాహారం, భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మంలో తాడిపత్రి దూదేకుల సేవా సంఘం అధ్యక్షులు కోటేగంటి హుస్సేన్‌పీరా, ఉపాధ్యక్షులు వి.హుస్సే న్‌పీరా,





వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

కోశాధి కారి మహబూబ్‌సాహెబ్, గౌరవాధ్యకులు కోటేగంటి నబీరసూల్, నేతాజీ దస్తగిరి, పద్మవాణి హై స్కూల్ కరస్పాండెంట్ జి.నాగపీర య్య, నాయకులు సంజప్ప, మహ బూబ్‌బాష, ఫక్రుద్దీన్, మహ మ్మద్‌అలీ, మస్తాన్, బాబ య్య, నసరుద్దీన్, మహమ్మద్‌రఫీ, కుళ్ళాయప్ప, కడియాల హాజీ, మెకానిక్ దస్తగిరి, నజీర్, అబ్దుల్లా, దూదేకుల సేవా సంఘం నాయకులు పాల్గొన్నారు.

# జూలై 14 ఫ్యాప్టో పికెటింగ్‌ను జయప్రదం చేయండి - ఫ్యాప్టో నేతలు

అనంతపురం న్యూటౌన్, జూలై 5 ప్రభాతవార్త

రాష్ట్ర ఫ్యాప్టో కమిటీ పిలుపు మేరకు టెట్ రద్దు, 12వ పీఆర్సీ అమలు, మధ్యంతర భృతి ప్రకటన, పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏల విడుదలతో పాటు ఇతర ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం జూలై 14న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ర్యాలీ, పికెటింగ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఫ్యాప్టో నేతలు ఆదివారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఫ్యాప్టో చైర్మన్ ఆర్.శ్రీనివాస్ నాయక్, జిల్లా సెక్రటరీ జనరల్ బి.పురుషోత్తం, జిల్లా కార్యవర్గ సభ్యులు, అనుబంధ సంఘాల రాష్ట్ర, జిల్లా బాధ్యులు పాల్గొని ఉద్యమ కార్యాచరణపై సవివరంగా చర్చించారు. ప్రతి మండలంలో విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం, ఉద్యమ అవసరాన్ని ఉద్యోగులు-ఉపాధ్యాయులకు వివరిం చడం, జూలై 14న అనంతపురం జిల్లా కేంద్రంలో జరిగే ర్యాలీ, పికెటింగ్‌కు అధిక సంఖ్యలో హాజరయ్యేలా సమన్వయం చేయడం, మండలాల వారీగా బాధ్యతలను అప్పగించడం వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో ఫ్యాప్టో కోచైర్మన్ ఓబులేషు, సెక్రటరీ వెంకటరత్నం, అక్కు లన్న, ట్రెజరర్ రెహమాన్, కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, రవీంద్ర, మోహన్ రెడ్డి, గోపాల్ రెడ్డితో పాటు సభ్య సంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు సూర్యుడు, వెంకటసుబ్బయ్య, పాతిరెడ్డి, రాజశేఖర్, శంకరమూర్తి, అశోక్ నాయక్, రామకృష్ణ, ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.





పోస్టర్లను విడుదల చేస్తున్న ఫ్యాప్టో నేతలు

# దిమ్మగుడిలో ప్రశాంతంగా మొహరం వేడుకలు

## - పోలీసుల చొరవతో అంగరంగ వైభవంగా జరుపుకున్న గ్రామస్తులు

పెద్దవడుగూరు, జూలై 5 ప్రభాతవార్త

పెద్దవడుగూరు మండలం దిమ్మగుడి గ్రామంలో ప్రశాంతంగా మొహరం వేడుకలను జరుపుకున్నారు. 1996లో మొహరం సందర్భంగా జరిగిన అల్లర్ల వలన దిమ్మగుడి గ్రామంలో అప్పటినుండి మొహరం పండుగ జరుపలేదు. జిల్లా ఎస్పి జగదీష్ చొరవతో గత ఏడాది, ఈ ఏడాది నుండి ప్రశాంతంగా వేడుకలు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది మొహరం పండుగ జరుపాలని గ్రామ పెద్దలు నిర్ణయించి పోలీసులను సంప్రదించారు. దీంతో తాడిపత్రి ఏఎస్పి రోహిత్‌కుమార్‌చౌదరి, సిఐ రామసుబ్బయ్య, ఎస్ఐ రాఘవేంద్రప్పలు దిమ్మగుడి గ్రామాన్ని సందర్శించి గ్రామసభ నిర్వహించారు. గత 10 రోజులు వివిధ సందర్భాల్లో సిఐ, ఎస్ఐలు పలుమార్లు అన్ని సామజిక వర్గాల వారితో చర్చలు జరిపి గ్రామ కట్టుబాటు ప్రకారం ఎటువంటి గొడవలు లేకుండా జరుపుకోవాలని చెప్పడం జరిగింది. శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా గ్రామ పెద్దలను బైండోవర్ చేశారు. పీర్ల చావిడిలోకి అన్ని కులాల వారికి ప్రవేశం కల్పించారు. తాడిపత్రి ఏఎస్పి ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి గ్రామంలో చిన్న సరిగెత్తు, పెద్దసరిగెత్తు, జలది రోజు పీర్ల ఊరేగింపులో ఎటువంటి అల్లర్లు జరగకుండా బందోబస్తు ఏర్పాటు



బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు

చేశారు. 30 ఏళ్ల తరువాత గ్రామస్తులు అందరూ ఐకమ త్యంగా గత ఏడాది తరహా లోనే ఈ సంవత్సరం కూడా మొహరం జరుపుకున్నందుకు గ్రామస్తులను జిల్లా ఎస్పి, ఏఎస్పి అభినందించారు. ప్రశాంతతే ధ్యేయంగా పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టడం పట్ల పోలీసులకు దిమ్మగుడి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సత్కారం

అనంతపురం న్యూటౌన్, జూలై 5 ప్రభాతవార్త

పదవ తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులను, తమ తమ సబ్జెక్టుల్లో 100కు 100 మార్కులు సాధించిన విద్యార్థులను తీర్చిదిద్దిన ఉత్తమ ఉపాధ్యాయులను ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. స్థానిక ఎన్‌జీఓ హోమ్‌లో నిర్వహించిన "ఆత్మీయ గురు సత్కారం" కార్యక్ర మానికి ఉమ్మడి అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వడ్డే వెంకట్, ఇన్‌చార్జి డీఈఓ శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వడ్డే వెంకట్, ఇన్‌చార్జి డీఈఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమైనదని, ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్ఠను పెంచేందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను సత్కరించడం అభినందనీయమని అన్నారు. అనంతరం ఉత్తమ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాజా రమేష్, కోశాధికారి లక్ష్మీనారాయణ, ఎన్‌జీఓ జిల్లా అధ్యక్షులు మాధవ్, జిల్లా కార్యదర్శి రవికు మార్, యుటీఎఫ్ నాయకులు రమణయ్య, పీఎస్‌హెచ్‌ఎం అధ్యక్షులు గోవిందరెడ్డి, ఆడిటర్ ఆంజనేయులు, ఆర్పీపీ అధ్యక్షులు యర్రిస్వామి, విజయ, విజయకుమార్, ఆంజనేయులుతో పాటు పలువురు ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

# బిఎల్‌ఒలు, రాజకీయ పార్టీల నాయకులు సహకారాన్ని అందించాలి

తాడిపత్రిఅర్బన్, జూలై 5 ప్రభాతవార్త

కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సర్-2026 (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు బిఎల్‌ఒలు, రాజకీయ పార్టీల నాయకులు సహకారాన్ని అందించాలని ఓటరు నమోదు అధికారి జి.రమేష్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 15 నుండి బిఎల్‌ఒలు ఇంటింటి సందర్శనలు నిర్వహించడం జరుగుతోందన్నారు. 151-తాడిపత్రి నియోజకవర్గంలో మొత్తం 2,51,865 మంది ఓటర్లు వున్నారని అందులో ఆదివారం సాయంత్రం 4 గంటల వరకు 2,51,475 మందికి ఎన్యుమరేషన్ ఫారాలను అందించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 99.85 శాతం ఎన్యుమరేషన్ ఫారాలను అందించడం జరిగిందన్నారు. అందులో ఆదివారం సాయంత్రం 5 గంటల వరకు 1,25,638 ఎన్యుమరేషన్ ఫారాలను తిరిగి తీసుకుని 49.88 శాతం అప్లోడ్ చేయడం జరిగిందన్నారు. ఈ నెల 14 వరకు బిఎల్‌ఒల ద్వారా ఇంటింటి సందర్శనలు చేసి రెండు ఎన్యుమరేషన్ ఫారాలు అందచేయడం జరుగుతుందని అందులో ఒక పూరించిన ఎన్యుమరేషన్ ఫారం తిరిగి తీసుకోవడం జరుగుతుందన్నారు. కావునా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు బిఎల్‌ఒలు, రాజకీయ పార్టీల నాయకులు సహకారాన్ని అందించాలని ఆయన తెలియచేశారు.

# స్నేహితుల మధ్య గొడవతో వ్యక్తి దారుణ హత్య

బుక్కరాయసముద్రం జూలై 5 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని గోవిందంపల్లి పంచాయితీ పరిదిలోని బిజెపి కాలనిలో నాగరాజు (38) అనే వ్యక్తి దారుణ హత్యకు గురైనారు. స్థానికులు పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మృతుడు నాగరాజు,సురేష్ చౌదరి,ఎరుకుల కార్తీక్,స్నేహితులు నాగరాజు ది ధర్మవరం టౌన్,సురేష్ చౌదరిది కల్లూరు గ్రామం,ఎరుకుల కార్తీక్ ది నాగులగుడ్డం వీరందరు స్నేహితులు,మృతుడు నాగరాజు ప్రస్తుతం బిజెపి కాలనిలో నివాసం ఉన్నాడు వీరందరు కలసి శనివారం రాత్రి మద్యం సేవించారు.మృతుడు నాగరాజుకు,సురేష్ చౌదరికి గతంలో గొడవలు జరిగినాయి,వాటిని దృష్టిలో పెట్టుకొని సురేష్ చౌదరి,ఎరుకుల కార్తీక్ కలసి మద్యం మత్తులో నాగరాజును కత్తితో పొడిచి బండరాయితో ముఖంమీద దాడిచేసి పర్యానారు.స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు.సంఘటన స్థలానికి సిఐ సుబ్బరాయుడు చేరుకొని పరిశీలించారు. మృత దేహన్ని పోస్టు మార్టర్ నిమిత్తం కొరకు అనంతపురం జనరల్ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులోని నిం దుతులు సురేష్‌చౌదరి, ఎరుకుల కార్తీక్ పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం.



మృతిచెందిన నాగరాజు

# సీ అండ్ ఐజి ఇమ్మానుయల్ చర్చ్ నిర్మాణానికి ఆర్థిక సాయం అందించిన డాక్టర్ నిసార్ యాసిన్



డా.నిసార్ యాసిన్‌ను దుశ్శాలువాతో సన్మానిస్తున్న చర్చ్ ఫాస్టర్లు

కదిరి, జులై 5 ప్రభాతవార్త

పట్టణంలోని స్థానిక ఎల్ఐసి కార్యాలయంలోగల సీ అండ్ ఐజి ఇమ్మానుయల్ తెలుగు చర్చ్ పున:నిర్మాణానికి సిమ్స్ వైద్య శాల ఎండి, ఎన్వైపిఎస్ఎన్ వ్యవస్థాపకులు డాక్టర్ నిసార్ యాసిన్ తనవంతు ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఆదివారం చర్చ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొని చర్చ్ ఫాస్టర్ స్టీఫెన్ రాజు చర్చ్ పున:నిర్మాణానికి ఆర్థిక సాయం అందించాలని కోరితే వెంటనే స్పందించి 100 బస్తాల సిమెంట్‌ను అందజేస్తానని నిసార్ యాసిన్ తెలిపారు. ఆర్థిక సాయం అందించిన నిసార్ యాసిన్‌కు క్రైస్తవ సోదరుల ఆధ్వర్యంలో దుశ్శాలువాతో, పూల మాలలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డా.పీటర్, వసీం యాసిన్, షాదాబ్, ఎన్వైపిఎస్ఎన్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# రహదారిపై ప్రమాదకరంగా మారిన గుంత

## - పట్టించుకోని అధికారులు



ప్రమాదకరంగా మారిన గుంత

యల్లనూరు, జూలై 5 ప్రభాతవార్త

యల్లనూరు మండల కేంద్రంలోని సచివాలయం-1కు వెళ్లే ఎన్‌కె కాల్వ రహదారిలో ఏర్పడిన గుంత ప్రమాదకరంగా మారింది. ప్రతినిత్యం అధికారులు ఈ రహదారి గుండా సచివాలయానికి వెళుతుంటారు. అయితే ఈ గుంతను మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ప్రమాదకరంగా మారిన ఈ గుంతకు మరమ్మతులు చేయించాల్సిన అధికారులే ఏమాత్రం పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారు. అనునిత్యం ఈ రహదారిపై వాహనదారులు తిరుగుతుంటారు. ఆదమరిస్తే ప్రమాదం చోటు చేసుకునే అవకాశం లేకపోలేదు. కావునా అధికారులు స్పందించి ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోకముందే తక్షణమే రహదారిపై ఏర్పడిన గుంతకు మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఆప్టా జిల్లా ఉపాధ్యక్షుడిగా బి.కరుణాకర్

అనంతపురం న్యూటౌన్, జూలై 5 ప్రభాతవార్త

ఏపీ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) ఆదివారం సాయంత్రం జిల్లా కార్యాలయంలో పాఠశాలల సర్దుబాటు పట్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కళ్యాణదుర్గం మండలం మోక్తికాపురం ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న బి.కరుణాకర్‌ను, జిల్లా ఉపాధ్యక్షుడుగా ఎన్నుకోవడం జరిగింది. ఆయన ఎన్నిక పట్ల జిల్లా అధ్యక్షుడు కె.వెంకటరత్నం, ప్రధాన కార్యదర్శి గోపాల్ రెడ్డి, హర్షం వ్యక్తం చేశారు. కరుణాకర్ మాట్లాడుతూ.. సంఘ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తనను జిల్లా ఉపాధ్యక్షుడుగా ఎన్నుకొన్న జిల్లా నాయకత్వానికి, రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నారాయణ, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కె.శ్రీనివాసులు, ఆర్థిక కార్యదర్శి బిఎ శం కర్ మూర్తి. సహ అధ్యక్షులు కేవీ ప్రభాకర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు చల్లా శివానంద, జిల్లా కార్య దర్శులు జీవీ నరేష్, మస్తాన్ వలీ, జిల్లా కార్య వర్గ సభ్యులు డి.సూర్యనారాయణ, కుళ్లాయప్ప, శ్రీని వాసులు, నాగేంద్ర పాల్గొన్నారు.



బి.కరుణాకర్

# ఈనెల 7న ఎమ్మార్పిఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పల్లె పల్లెన దండోరా జెండా ఆవిష్కరణ

## - ఎమ్మార్పిఎస్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్

అనంతపురం న్యూటౌన్, జూలై 5 ప్రభాతవార్త

ఈనెల 7న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 32వ ఆవిర్భావ దినోత్సవం, పద్మశ్రీ మంద కృష్ణమాదిగ 61వ జన్మదినం సందర్భంగా మాదిగ పల్లెల్లో ఈ కార్యక్రమాల్ని ఘనంగా నిర్వహిస్తున్నామని మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్లను ఆదివారం జిల్లా కార్యాలయంలో విడుదల చేశారు. ఎమ్మార్పిఎస్ వల్లనే మాదిగల్లో చైతన్యం, ప్రశ్నించే తత్వం, అన్యాయాన్ని ఎదిరించే ధైర్యం వచ్చిందని అన్నారు.

ఈకార్యక్రమంలో రాష్ట్ర ఉపా ధ్యక్షులు ఎల్లప్పగారి గంగాధర్, జిల్లా అధ్యక్షులు మన్నెపాకుల రమేష్, జిల్లా అధ్యక్షులు బండారు కదిరప్ప, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు హనుమంత రావు, నాయకులు మిద్దె ప్రసాద్, తరుమెల నాగరాజు, బాల నల్లప్ప తదితరులు పాల్గొన్నారు.





ఎమ్మార్పిఎస్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

# ప్రజా సమస్యల ప్రజావేదికకు అధికారులు హాజరుకావాలి - తహాశీల్దార్ సింధూ

యల్లనూరు, జూలై 5 ప్రభాతవార్త

యల్లనూరు మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగే ప్రజా సమస్యల ప్రజావేదిక కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు తప్పకుండా హాజరు కావాలని తహాశీల్దార్ సింధూ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సమయపాలన పాటించాలన్నారు. ప్రజలు వినతులతో వచ్చినప్పుడు అధికారులు ఆయా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమానికి గైర్హాజరైన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తహాశీల్దార్ పేర్కొన్నారు.



తహాశీల్దార్ సింధూ

# ఏ.కొత్తపల్లి గ్రామంలో వైభవంగా కొలువుతీరిన పసిబాల చిన్నమ్మ అక్కదేవత

అమడగూరు, జూలై 5 ప్రభాతవార్త

అమడగూరు మండలం ఏ.కొత్తపల్లిలో గ్రామస్తులు చల్ల వేణుగోపాల్ కుటుంబ సభ్యులు ఏడుగురు అక్కదేవతల ఆలయ నిర్మాణాన్ని అత్యంత సుందర ంగా చేపట్టారు. గుడి నిర్మాణం పనులు పూర్తికానున్నాయి. ఆలయానికి అక్కదేవతల విగ్రహాలు చేరుకున్నాయని గ్రామ పెద్దలు తెలిపారు. గ్రామంలో ఊరేగింపు నిర్వహించడానికి ప్రత్యేకంగా పంచలోహంతో తయారు చేయించిన పసిబాల చిన్నమ్మ అక్కదేవత విగ్రహాన్ని ఆదివారం ఆయానికి తెప్పించారు. ఈ అమ్మవారి విగ్రహాన్ని ప్రతి ఏడాది గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తామని ఆలయ నిర్మాణ దాత చల్ల వేణుగోపాల్ పేర్కొన్నారు.

# ఘనంగా పీర్ల జలధి కార్యక్రమం

నల్లచెరువు జులై 5 ప్రభాతవార్త,

నల్లచెరువు మండల కేంద్రంలోని మొహరం ఉత్సవాలలో భాగంగా ఐదు రోజులపాటు మొహరం ఉత్సవాలు గ్రామ పెద్దలు హిందూ ముస్లిం ఐక్యతగా మొహరం ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు ఇందులో భాగంగా ఆదివారం జలది కార్యక్రమం నిర్వహి ంచారు మోలాలి స్వామి వివిధ పిర్ల కు ప్రత్యేక ప్రార్థనలు చేసి చక్కెర చదివింపులు తో ముక్కు లు తీర్చుకున్నారు సాయంకాలం అగ్నిగుండం ప్రవేశం చుట్టూ గ్రామ ప్రజలు యువకులు పెద్దలు, చిన్నారులు డ్రమ్స్ లతో అల్లా తొక్కారు అగ్నిగుండంలో వేడివేడి నిప్పులలో అన్ని పేర్లు ఎత్తుకున్న భక్తులు వాటిలో దిగారు మహా శక్తి గల మోలా లి స్వామి భక్తులకు ఎలాంటి ఆపద లేకుండా జలధి కార్యక్రమానికి ముగింపు పలికారు కిటకిటలాడిన పీర్ల చావడి ఆవరణంలో యువకులు మహిళలు వృద్ధుల సైతం కులమతాలకు అతీతంగా సందడితో ఉత్సాహంగా పీర్ల పండగలను జరుపుకున్నారు.

# ఉర్దూ మీడియాన్ని నిర్వీర్యం చేసే చర్యలను వెంటనే నిలిపివేయాలి

అనంతపురం న్యూటౌన్, జులై 5 ప్రభాతవార్త

ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కొత్త ఊరు, అనంతపురంలో తెలుగు, ఉర్దూ మీడియంలు ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్నాయని, ప్రస్తుతం జరుగు తున్న వర్క్ అడ్జస్ట్ మెంట్ ప్రక్రియలో ఉర్దూ మీడియాన్ని నిర్వీర్యం చేసే విధంగా చర్యలు జరుగుతు న్నాయని ఎంఈఎఫ్ నాయకులు బండారు శంకర్, మన్నెపాకుల రమేష్ ఆదివారం ఒక్క ప్రకటనలో తెలిపారు. మీడియం వారీగా ఉపాధ్యాయుల పనివిభజన చేపట్టాలని పలుమార్లు సంబంధిత అధికారులకు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు తెలిపారు. జిల్లా విద్యాశాఖ ఉన్నతాధి కారులు వెంటనే జోక్యం చేసుకుని ఉర్దూ మీడియానికి సంబంధించిన పోస్టు లను యథాతథంగా కొనసాగిస్తూ, మీడియం వారీగా ఉపాధ్యాయుల పనివి భజన చేపట్టి, ఉర్దూ మీడియాన్ని పరిరక్షించాలని లీనిసీ నాయకులు బండా రు శంకర్, మన్నెపాకుల రమేష్ డిమాండ్ చేశారు.

**CHANGE OF NAME**

I,PATHAN FATHIMA ASIYA BEGUM (Old name) W/o MOHAMMED SAIFULLAH KHAN MOINI CHISTHY. D.No. 9/148. Sofia street, Near 1 Town Police Station, Guntakal Town & Mandal, Anantapuramu Dist, A.P., Pin-515801, I have changed my name from PATHAN FATHIMA ASIYA BEGUM (Old Name) to **FATIMA** (New name) Hence forth I am being called As **FATIMA** for all future purpose.

**CHANGE OF NAME**

I,UMMI AYESHA MEHARAJ(Old name) D/o MOHAMMED SAIFULLAH KHAN MOINI CHISTHY. D.no, 9/148, Sofia street, Near 1 Town Police Station, Guntakal Town & Mandal, Anantapuramu Dist, A.P., Pin-515801, I have changed my name from UMMI AYESHA MEHARAJ (Old Name) to **AYESHA MEHRAJ** (New name) Hence forth I am being called As **AYESHA MEHRAJ** for all future purpose.

**CHANGE OF NAME**

I,P.SYAFULLA KHAN (Old name) S/o KHADER VALI KHAN. D.No. 9/148. Sofia street, Near 1 Town Police Station, Guntakal Town & Mandal, Anantapuramu Dist, A.P. Pin-515801, I have changed my name from P.SYAFULLA KHAN (Old Name) to **MOHAMMED SAIFULLAH KHAN MOINI CHISTHY** (New name) Hence forth I am being called As **MOHAMMED SAIFULLAH KHAN MOINI CHISTHY** for all Future purpose.

# మృతి చెందిన కానిస్టేబుల్ మదన్‌రాజు కుటుంబానికి పూర్వ విద్యార్థుల చేయూత

తాడిపత్రిఅర్బన్, జూలై 5 ప్రభాతవార్త

తాడిపత్రి రూరల్ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ క్యాన్సర్ వ్యాధితో చికిత్స పొందుతూ మృతి చెందిన మదన్‌రాజు కుటుంబానికి ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల నాగార్జునసాగర్‌కు చెందిన పూర్వ విద్యార్థుల సంఘం తరపున సేకరించిన 1.16 లక్షల రూపాయల మొత్తాన్ని మదన్‌రాజు కుటుంబానికి ఆదివారం అందజేశారు. తాడిపత్రి మండలం గంగాదేవిపల్లి గ్రామానికి చెందిన మదన్‌రాజు గత నెల రోజుల క్రితం చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం విదితమే. 10 రోజుల క్రితం మదన్‌రాజు తండ్రి శేషయ్య గుండెపోటు మృతి చెందారు. దీంతో వారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండడంతో కళాశాలకు చెందిన పూర్వ విద్యార్థులు కలిసి 1.16 లక్షల రూపాయలు సేకరించి మదన్‌రాజు తల్లి లక్ష్మీదేవికి అందజేశారు. వివిధ బ్యాచ్‌లకు చెందిన పూర్వ విద్యార్థులు అంజన్‌ప్రకాష్, తిరుమల కృష్ణ, ఈశ్వర్, రాజులు కలిసి గ్రామానికి వెళ్లి వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



ఆర్థిక సాయం అంద చేస్తున్న దృశ్యం

# ఎన్‌పి కుంటలో ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

నంబులపూలకుంట, జులై 5 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని పెదబల్లి రహదారిలో నివాసముంటున్న ధరిసే సాయికుమార్ (24) అనే వ్యక్తి ఆదివారం మధ్యాహ్నం సమయంలో ఇంటిలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు గమనించి ఉరి వేసుకున్న వ్యక్తిని నంబులపూలకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స కోసం తరలించారు. అప్పటికే వ్యక్తి మృతి చెందారని వైద్య సిబ్బంది వివరించారు. వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న కారణాలు వెలుగులోకి రావాల్సి ఉంది.



ఆత్మహత్య చేసుకున్న ధరిసే సాయి కుమార్

